భవదీయుడు – బంతిపూలు

సింగరాజు రామచంద్రమూర్తి

ఈ కథలో 'భవదీయుడు' నేను కాదండి మా చలపతి నేనల్లా కథను మీకందించే 'మీడియం'ను మాత్రమే

* * *

భయపడ్డ వాడి ముఖంలా చీకటి తెల్ల బోతూంది. దానికి పట్టనగతే తనకూ పడుతుం దన్న వంకతో పొగమంచు చెదిరిపోతోంది

దూరంనుంచి హరిదాసు భజనలు లీలగా వినబడుతున్నాయి తెల్లవారుతోంది — మాకు నీళ్ళు పట్టరే ? అని ఆవుదూడలు 'అంభా' అని గొంతు చించుకుంటున్నాయి

నోట్లో పుల్లలు పెట్టుకుని నేనూ, మా బావమరది ఊరిబయటికి బయలుదేరాం చలపతి నాకు అసలు బావమరిది కాదు — మా వసంతకు పినతండ్రి కొడుకు.

ఇద్దరు జమా జెట్టీల్లాంటి మగాళ్ళు రోడ్డునపడి వస్తుంటే ఇళ్ళముందు పేడ నీళ్ళు చల్లి ముగ్గులు పెడుతున్న ఆడంగులు గబుక్కున ఇళ్ళలోకి దూరిపోతున్నారు

చిన్న తనంనుంచి బస్తీల్లో పెరిగిన నాకు ఈ పల్లె వాతావరణం కొత్త అవటంవలన మమ్మల్ని చూడంగానే పని వదిలి పారిపోతున్న ఆడవాళ్ళను చూసి తప్పుచేసినట్టు అనిపించింది

కాని అంతలోనే అలా లోపలికి వెళ్ళినవాళ్ళు తలుపుచాటునుంచి బయటికి తొంగి చూస్తుంటే నవ్వొచ్చింది

పెదనాయుడు ఇంటిముందు వాళ్ళ అమ్మాయి గొబ్బెళ్ళు పెడుతూ — మేం రావటం కూడా గమనించలేదు కాబోలు - పారిపోకుండా తన పనిలోనే నిమగ్నురాలై ఉంది.

నే నెరిగినంతవరకు మా ఇంట్లో గొబ్బెళ్ళు పెట్టటం అలవాటులేదు మా అక్కయ్య లంతా నవనాగరికులవటంవలన వాళ్ళకు పేడ ముట్టటం నామోషీ !

మా అమ్మకుమట్టుకు ఇటువంటివి చాలా సరదా ! వాళ్ళ ద్వారా తన సరదాలు తీర్చు కునేందుకు ప్రయత్నించి విఫలురాలై — ఇంటి ప్రక్కనున్న ఆడపిల్లల్ని పిలిచి ముగ్గులు వేయించి గొబ్బెళ్ళు పెట్టించేది.

నాకూ కొంత ఆవిడపోలిక వచ్చింది అభిరుచుల్లో !

బంతిపూల రథంలా ఉన్న నాయుడు కూతురు కూర్చుని గొబ్బెళ్ళమీద బంతిపూలు గుచ్చుతుంటే ఆ అమ్మాయి కుచ్చులజడ ముందుకుపడి నేలమీద నాట్యం చేస్తోంది. పరికి * చుట్టూ రత్న కంబళంలా పరుచుకుంది

ఆ దృశ్యానికి సహజ సౌందర్యానికి ముగ్దుడి నయిపోయాను.

"చూడవోయ్ బావా, ముద్దబంతి పూవు లాంటి ఆడపిల్లలు ముగ్గులు వేస్తుంటే హరి దాసుల హరినామస్మరణ వినబడుతుంటే— చేతి నిండా ధాన్యం, ఇంటినిండా బంధువులూ ఉండే

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
1960 జూలై 20 సంచిక నుంచి

పల్లెటూరి సంక్రాంతికన్న ఆనందమయిందేముంటుంది ?'' అన్నాను ఆవేశంతో

అని అతనివంక చూసి తెల్లబోయాను

అంతవరకు హుషారుగా ఉన్న మనిషి అంతలో గంభీరంగా అయిపోయాడు నోట్లో పుల్ల కదలికను బట్టి పెదిమలు అదురుతున్నాయని తోచింది

నా మాట విని చెంగున లేడిపిల్లలా ఇంట్లోకి పారిపోయిందా అమ్మాయి

''ఏవిటి చలపతీ, క్షణంలో అలాగయిపోయావు ??'' అనడిగాను— నేనన్న మాటల్లో తప్పు ఏమయినా ఉందా అని మథనపడుతూ

అతను కాసేపాగి ''అబ్బె, ఏంలేదులెండి'' అంటూ గబగబ అడుగులు వేశాడు

మధ్యాహ్నం భోజనాలు అయాయి.

వెల్‌కార్నెజీ అంటాడు— ఎవరి దృష్టిలోనయినా నువు ''కలుపుగోలు'' అనిపించుకోవాలంటే— వాళ్ళకు నచ్చిన విషయం మీద మాట్లాడమని

ఓనమాలు రాకపోయినా పొలం విషయాల మీద అనర్గళంగా అరగంటసేపు మామగారితో మాట్లాడేశాను ఇక ఆయన నన్ను వదిలే లక్షణాలు కనబడలేదు ! పైగా గదిలోంచి గాజులు గలగల్లాడటంతో నిద్ర ముంచుకొచ్చినట్టు ఆవులించాను

సంగతి పసిగట్టి మీసాల వెనుక నవ్వుకుని పొన్నుకర్ర కిర్రు చెప్పులతో వీధినపడ్డారాయన.

బ్రతుకు జీవుడా అని గదిలోకి దూరాను

''ఊడ్చటం— అంటే అర్థమయిందా ?'' అడిగింది వసంత నవ్వు దాచుకుంటూ.

''ఓస్, మరీ అంత వెధవకింద కట్టేయకు— ఊడ్చటం అంటే కూడా తెలియదనుకుంటోంది హు ! చేలకు నీళ్ళు పట్టేముందు గడ్డిగాదా ఊడ్చి మరీ పడతారు'' విగమర్చి చెప్పాను

భవదీయుడు......

కిలకిలా, గలగలా నవ్వింది వసంత.

''నవ్వుతావెందుకు ?''

''అబ్బ, ఊడవటం అంటే మొక్కలు నాటడమండీ బాబూ'' అని మళ్ళీ నవ్వింది

వసంత తలలో బంతిపూలు కనిపించడంతో నాకు పొద్దుటి ఉదంతం జ్ఞప్తికి వచ్చింది

''అది సరేగాని వసంతా, మీ చలపతి ''బంతిపూలు'' అనగానే అలా ముడుచుకుపోయాడేం ?'' అనడిగాను

నవ్వుతున్నదల్లా రక్కున ఆగిపోయింది

కొంపదీసి ఈ ఊరివాళ్లకు, బంతిపూలుకు జన్మవైరం లేదు కదా !

''వాడినే అడక్కపోయారా ? ''

''అడిగా, కాని చెప్పలేదు'' అన్నాను

వసంత ఒకసారి నిట్టూర్చి ''పాపం వాడి జీవితమే మార్చేసింది'' అంది

ఆశ్చర్యపోయాను— ''ఏమిటీ ! బంతి పువ్వా ? ''

''కాదు సావిత్రి'' అంది వసంత

కథ మంచి పాకాన పడుతోంది అనిపించింది !

''పిన్నీ, పిన్నీ— శాంతినివాసం మావయ్య వచ్చాడు'' అంటూ వార్త మోసుకొచ్చింది మా వదినగారి కూతురు

''శాంతి నివాసం మావయ్య ఎవరూ ?''

''వాడే, చలపతి మిలిటరీలోకి వెళ్ళాడుగా'' అని చటుక్కున మంచంమీంచి దిగి కుర్చీలో కూర్చుంది వసంత

నేకూడా సర్దుకుని ''రండి బావగారూ— మీ విషయమే చెబుతున్నాను, కూర్చోండి'' అంటూ ఆహ్వానించాను

మనిషిలో పొద్దుటి మేఘాలు చెదిరిపోయి తేటగా ఉన్నాడు

''పొద్దున్నటి విషయమా ?'' అన్నాడు తేలిగ్గా

''మరే !'' అని వసంత వంక చూశాను

తల వంచుకుంది !

కాసేపు నిశ్శబ్దత ఆవరించుకుంది ఆమాట ఎందుకెత్తానా అనిపించింది నాకు

''అలా మామిడితోటలోకి వెడదాం రండి'' అన్నాడు

ఆర్నెల్ల తరువాత అత్తారింటికి వచ్చిన మానవుడ్ని కాని బంతిపూల మిస్టరీ విడిపోతుందన్న ఆశతో వసంతవైపు చూడకుండా బయలుదేరాను

మామిడి చెట్టు నీడలో కూర్చున్నాం

కాసేపాగి అతనే మొదలుపెట్టాడు

''అసలు సంతానం లేనివాళ్ళకు పిల్లలు లేరే అన్న దిగులు ఆడపిల్లలున్న వారికి వంశోద్ధారకుడు కావాలి పుట్టరాని మగపిల్లాడు ఉన్నవారికి ఆడపిల్లలు కావాలి మానవులదంతా విచిత్రం

మా అమ్మకు నేను ఒక్కడినే సంతానం— బతికి ఉన్నది అసలు ఆడపిల్లలు పుట్టకపోతే బాధపడేది కాదేమో కాని— పుట్టి చనిపోవటంతో మా అమ్మకు ఈ లోకం నిండా మగాళ్లే అన్న భావం కలిగింది

మా ఇంటినిండా రకరకాల పూలమొక్కలు చుట్టుపక్కల ఆడపిల్లలను ఆకర్షించేందుకు— వేసి పెంచింది మా అమ్మ వాటి కోసం నిత్యం మా అమ్మచుట్టూ తిరిగేవారు ఆడపిల్లలు— అందులో ముఖ్యురాలు సావిత్రి

సావిత్రి నాన్న నాకు వరసకు మావయ్య అవుతాడు. ''వరసకు'' అన్న మాటేగాని వారికి మాకు చాలా సాన్నిహిత్యం ఉంది.

సావిత్రి పుట్టినప్పటినుంచీ నా భార్యగానే

With Best Compliments and Good Wishes From

Phone Off 34
Resi 57
Grams : MADHAVI

Madhavi Industrial Engineering Corporation

(Engineers, Fabricators, Erectors & Manufacturers)

Regd No 765 / 77
C S T No WKMKT / 508 / 76 77
A P G S T No WKMKT / 3052 / 76-77
S S I Regd 01 / 10 / 01247 / PMT / SSI / APSI/
Dated 3 12-1977

MIE

Regd Office & Factory
IDA PALONCHA-507 154
Khammam Dt. A P

Manufacturers of Engineering Spare Parts for Thermal Power Stations, Mining Machinery Steel Plants Chemical Plants and General

చలామణి అయింది మా ఊళ్లో

సెలవులకు ఇంటికొచ్చాను వరండాలో కూర్చుని 'మాప్స్' నవల చదువుకుంటే మా గేటు విసురుగా తీసి అలవాటు ప్రకారం సావిత్రి వచ్చింది రాగానే నన్ను వరండాలోచూసి అంతలో సిగ్గుపడి వెనక్కు తిరగబోయి నాదృష్టి పుస్తకం వైపు ఉండటం చూసి సర్దుకుని బంతిపూలు కోసి పమిట చెంగులో పోసుకుంటోంది

ఆ రంగుల ముద్దబంతిపూవుల మధ్య వన లక్ష్మిలా, తనే ఒక ముద్ద బంతిపూవులా ఉన్న సావిత్రిని చూసి ముగ్ధుడినయిపోతున్నాను

ఇంతలో "ఒరేయ్ చలపతీ, పట్టుకోరా దాన్ని రోజూ బంతిపూలన్నీ తనే కోసుకు పోతోంది" అంది మా అమ్మ లోపలనుంచి

అంతకన్నా నాకేం కావాలి ?

మాట వినడమే తడవుగా అరుగుమీంచి ఒక్క దూకు దూకాను

ఆమాట, నేను దూకటం—అన్నీ గమనించి లేడిలా, గజ్జల గుర్రంలా ఛంగున పరుగెత్త బోయింది సావిత్రి కాని గేటులో ఓణీ కొస ఇరుక్కుపోవటంతో ఒక్కక్షణం ఆలస్యమయింది

ఇంతలో నేను గాలిలో అందుబాటుగా ఉన్న జడపుచ్చుకుని ఒక్కసారి వెనక్కు లాగటంతో గిరుక్కున తిరిగి, నిలదొక్కుకోలేక — నామీద వాలిపోయింది పమిట చెరుగులోని బంతిపూలు నా కాళ్ళ చుట్టూ కుప్పలా పడ్డాయి !

సావిత్రి కళ్ళల్లో సిగ్గు, బాధ, ఆనందం చదువుకున్న నేను చటుక్కున ఆమె జడ వదిలి పూలు ఏరదామని వంగబోయాను

కాని అదే సమయాన సావిత్రి కూడా వంగ టంతో ఇద్దరి తలలు ఢీడిక్కి కొట్టుకున్నాయి

"ఇద్దరూ అలా గేటుకు దణ్ణాలు పెడతా రెందుకురా — ఇటొచ్చి నా కాళ్ళకు పెట్టండి" అంది వరండాలో నిలబడి ఈ తంతు చూస్తున్న అమ్మ నవ్వుతూ

అంతలో ఒళ్ళంతా సిగ్గుపడి పోయింది సావిత్రికి "పో అత్తయ్యా" అని నా కాళ్ళ ముందు వంగి పూలు ఏరుకుంది

అంత మధురమయిన జీవిత మది ?

బస్తీల్లో ఎవరయినా ఎదురయితే—"ఎప్పు డొచ్చావు, కులాసా, మళ్లీ కనబడతావుకదూ!" లతో సమావేశం ముగుస్తుంది

తరువాత వీరు వారింటికి పోకపోయినా మునుకుపోయిందేమీ ఉండదు

కాని పల్లెటూళ్ల విషయంవేరు పొద్దున్న ఊళ్ళోకి వచ్చిన మనిషి సాయంత్రందాకా కనబడ లేదంటే వాళ్ళు గిలగిల్లాడిపోతారు వారివి అటు వంటి మనస్సులు బస్తీల కృత్రిమత్వం అటువైపు ఇంకా పాకలేదు

మావాళ్ళందరిఇళ్లల్లో శక్తికొద్దీ కాఫీయో, ఫలహారమో తిని తరువాత ఒకరోజు భోజనానికి తప్పకుండా వస్తానని వాగ్దానాలు చేసుకుంటూ చివరికి మావయ్యగారింటికి వెళ్ళాను

తాపీగా కూర్చుని సావిత్రిని ఏడిపించి ఆనం దించవచ్చని ఆఖరికి చేరుకున్నాను వాళ్ల ఇల్లు !

"అత్తయ్యా" అంటూ కేకేశాను

అందుకు సమాధానం వంటింట్లోంచి వచ్చింది—"ఎవరూ ?" అని

"నే నత్తయ్యా, చలపతిని "

"కూర్చో బాబూ, లోపలికి రాకు — మడి కట్టుకున్నాను అదిసరేగాని ఊళ్లోకి నిన్ననగా వచ్చి ఇప్పుడా మా ఇంటికి రావటం ?" అంది

"భలేదానివే, నిన్న అర్ధరాత్రికదా నేను వచ్చింది మధ్యాహ్నందాకా నిద్రపోయాను" అంటూ ఇల్లంతా కలయచూశాను

సావిత్రి జాడ కనబడలేదు చాలా నిరు త్సాహం కలిగింది,

"ఇంట్లో ఎవరూ లేనట్టుందే?" అన్నాను అక్కడికీ

అంతకన్న ఏమనను ?

వెంటనే అర్థం చేసుకున్నట్టుంది "ఆ సావిత్రి మాటేనా ? దాని విషయం చెప్పబోకు కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుందిట!"

"ఏం ఏమయింది ?" అన్నాను ఆదు ర్దాగా

"ఆ ఎప్పుడూ స్నేహితులూ, ఆటలు, సినిమాలు ! ఇంటిపట్టున ఒక్కక్షణం ఉండదు కదా!"

"ఓస్, ఇంతేనా — ఈ వయస్సులో అలాగే ఉండాలిలెద్దూ" అన్నా తేలిగ్గా నవ్వేసి

"నువ్వూ అమాటే అన్నావూ ? అందుకే నేను మరీ అలుసయిపోయాను వయసొచ్చిన ఆడ పిల్లలు మా రోజుల్లో ఇల్లు కదిలేవాళ్లా ?"అంది

ఆవిడతో పేచీ పెట్టుకోటానికి రాలేదు నేను సావిత్రి దర్శనం కోసం వస్తే అది కాస్తా దుర్లభం అయింది

"మరే, తప్పే !" అన్నాను విసుగ్గా

"వంట రాదుకదా ! కూరతరగవే మా తల్లి అంటే మూతి మూడుసార్లు విరిచి మరీ వస్తుంది మరుక్షణంలో కెవ్వున అరుస్తుంది ఒకటో రెండు వేళ్ళు తెగి ఉంటాయి ఇలా అయితే ఎలా ?"

"మరే, ఎలా ?" లేచి నిలబడ్డాను ఇక వెడదామని,

"ఎప్పుడొచ్చావ్, అప్పుడే లేచి నిలబడ్డావు? కూర్చో — అమ్మాయి కాఫీ అయినా ఇచ్చిందా?" అని వెనకనుంచి వినబడ్డాయి మాటలు ఉలిక్కి పడి వెనక్కు తిరిగాను **(ఇంకావుంది)**

అత్యున్నతమయిన
పాలతో తయారుచేసిన
& బెంగాలీ స్వీట్స్
మరియు రుచికరమయిన
తినుబండారాల కొరకు దర్శించండి
శ్రీ వెంకట రెడ్డి
స్వచ్ఛమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.
Phone: 45229

భవదీయుడు - బంతిపూలు

సింగరాజు రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

అత్తయ్య అప్పుడే వీధిలోంచి ఇంట్లోకి వస్తోంది!

ఆశ్చర్యపోయాను – "అదేమిటత్తయ్యా, నువ్వు ఇందాకట నుంచీ ఇంట్లో లేవూ?" అన్నాను అమాయకంగా.

"బాగుంది వరస. నేను మీ ఇంటి నుంచే వస్తున్నాను. కూర్చో, కూర్చో, అమ్మాయ్ సావిత్రీ" అంటూ లోపలికి వెళ్ళింది.

"అసిసీ ఇందాకటి నుంచీ వాళ్ల అమ్మ లాగా నాటకమాడుతోందన్నమాట" అనుకుంటుండగానే ఓ పళ్లెంలో మైసూరుపాకు, బజ్జీలు, గ్లాసుతో మంచినీళ్లు పుచ్చుకొని తల ఓరగా వంచి కింద పెదవిని మునిపంటితో అదిమిపట్టుతూ వచ్చింది సావిత్రి!

నా ఒళ్లు పులకరించింది.

"ఇన్ని టిఫెన్లు చేస్తే రేపు నాకు జీతం చాలకపోతే ఎలా రవ్వల రాణీ" అనడిగాను పళ్లెంతోపాటు చెయి పుచ్చుకుని.

"ఫో రంగూన్ రౌడీ!" అని నవ్వి మెరుపులా ఇంట్లోకి మాయమయిపోయింది కాఫీ కోసం.

అంత అల్లరి చేసేది సావిత్రి ... రోజులు ఇలా చాలా ఆనందంగా గడిచిపోయాయి కొంత కాలంపాటు.

భగవంతుడు ఉన్నాడా, లేడా అన్న మీమాంస అనాది కాలం నుంచీ ఉంటూనే ఉంది.

మనం అనుకున్నవన్నీ అనుకున్నట్లు జరిగినంత కాలం భగవంతుడన్న వాడి ప్రసక్తి మన మనస్సులోకి రాదు. ఈ విషయం కనిపెట్టి తన అస్తిత్వాన్ని మధ్య మధ్య పామరులకు జ్ఞప్తి చేసేందుకుగాను కొందరికి అనుకోనివి జరిగేట్టుగాను, ఇంకొందరికి అనుకున్నవి జరగకుండాను చేసి తన వీపు తనే చరుచుకుంటాడు.

మొదటి తెగవారు అదృష్టవంతులు, రెండవ వారు దురదృష్టవంతులు!

మా ఊళ్ళో రాజకీయ చైతన్యం ఇంకా వెర్రితలలు వేయలేదు. ఆ మాటకొస్తే రాజకీయ లోకంలోకి మా వాళ్ళు ఇప్పుడిప్పుడే బద్ధకంగా కళ్ళు తెరిచి చూస్తున్నారు.

పంచాయితి బోర్డు ఎన్నికలు వచ్చాయి మాకూ్కడా. అసలు ఏ విషయమయినా మా ఇళ్ళవాళ్లు ఎలా చెబితే ఊరంతా అలా నడచుకుంటారు. అంత గౌరవం ఉంది. అనుశ్యూతంగా వస్తున్న ఆచారం అది.

మా నాన్నకు ఎలక్షను లంటే తలనొప్పి. "ఈనాడు మనం అన్నమాటను ఎవరూ కాదనటం లేదు కదా! ఇంకా మనకు ఎన్నికల్లో నిలబడటం ఎందుకు బావా?" అన్నారు మావయ్యతో– అంటే సావిత్రి నాన్నతో.

ఇవ్వాళ పలుకుబడి ఉండగానే సరికాదు — భవిష్యత్తుకు కూడా దాన్ని జాగ్రత్త పరుచుకోవాలి అన్న తత్వం మావయ్యది.

కాదు కూడదని మా నాన్నను పంచాయితీ మెంబరుగా నిలబెట్టి తనూ ఇంకో వార్డు నుంచి నిలబడ్డాడు. సరే ఇద్దరూ పోటీ లేకుండా గెలిచారు. అంతవరకూ బాగానే ఉంది.

కాని ప్రెసిడెంటుగా కూడా మా నాన్ననే నిలబడమని పట్టుపట్టాడు మా మయ్య. వద్దంటే వద్దన్నారు మా నాన్నగారు. కాని అందరిచేత చెప్పించాడు, బ్రతిమాలాడు — చివరికి ఎలాగయితేనేం ఆయనచేత 'సరే' ననిపించాడు.

మెంబర్లుగా నిలబడిన వారందరికీ మా నాన్న కబురు చేశాడు..."నేను ప్రెసిడెంటుగా నిలబడుతున్నాను" అని.

ఇంకెవ్వరూ నిలబడటం జరగలేదు ...

భవదీయుడు-బంతిపూలు

ఇంతలో ఏం ఉద్ధి పుట్టిందో రెండు రోజులకు ఎన్నిక జరుగుతుందనగా ఒక రోజున మావయ్య కబురుచేశాడు.

"నేను ప్రెసిడెంటుగా నిలబడదామనుకుంటున్నాను. ఎలాగూ బలవంతంమీద ఒప్పుకున్నాడు కాబట్టి బావను మానెయ్య"మని.

మా నాన్నదంతా అదోక రకం. మంచిగా ఉన్నన్ని రోజులూ ప్రాణం కావాలన్నా ఇస్తాడు. మంచి తప్పితే ఆయన తాచుపామయిపోతాడు.

"ఒద్దు బాబో, అంటున్నా వినకుండా తనే నన్ను నిలబడమన్నాడు. తీరా నిలబడ్డాక ఇప్పుడు మానమంటాడా? రేపు నేను నలుగురిలో తలెత్తుకోవాలనేనా? అదీ కాకుండా తనే స్వయంగా వచ్చి నాతో మాట్లాడితే నేను కాదనగలనా?...పాలేరుతో కబుర్ధంచేస్తాడూ? టట్, వీల్లేదు" అన్నాడు.

దావానలంలా వ్యాపించిపోయింది మా నాన్నకు, మావయ్యకు పోటీ అని. అవకాశం ఎదురుచూస్తున్నవారంతా చెరోకవైపు సమర్థించటం మొదలుపెట్టారు.

చివరికి మావయ్యా, నాన్నా కూడా జరుగుతున్నదేమిటో తెలుసుకునేంతలో రెండు పార్టీల వారికీ రెండుమూడుసార్లు దెబ్బలాటలు కూడా జరిగిపోయాయి.

ఇద్దరూ తెల్లబోయారు!

అంత వేగంగా జరిగిపోయాయి సంఘటనలు. వీరిద్దరినీ అడ్డం పెట్టుకుని ఊళ్ళోవాళ్ళ తమ తమ కక్షలు సాధించుకోసాగారు.

ఇద్దరికీ తెలుసు—తాము విడిపోతున్నామని. కాని వాళ్ళు చేయగలిగిందేమీ లేకపోయింది చూస్తూ కూర్చోవటం తప్ప.

రోషాలు పెరిగాయి; పట్టుదలలు హెచ్చాయి. ఆ ఇంటి కాకి ఈ ఇంటిమీద వాలడం మానేసింది. ఇంట్లో ఆడవాళ్ళ గోల పెట్టినా అది సముద్ర ఘోష అయింది. వారికీ, మాకూ ఎడముఖాలు, పెడముఖాలు అయాయి.

చివరికి ప్రెసిడెంటుగా మావయ్యగెలిచాడు. కాని అందుకు ఆ రెండెకరాల మాగాణి పోరలి కర్పూరం అయిందని ఊళ్ళో గుప్పుమంది.

ఓడిపోవటంతో మా నాన్న తాచుపామయి బుసకొట్టాడు. తల్లిదండ్రులు చేసిన మంచికి గాని, చెడుకు గాని బాధ్యులు—అనుభవించేవారు. పిల్లలు.

చిన్నతనం నుంచి అనుకుంటున్నమాట—ఊరంతా జరుగుతుందనుకున్న విషయాన్ని మావయ్య త్రోసిరాజన్నాడు.

సావిత్రికి నాకన్నా అన్నివిధాలా అధికుడ్ని తీసుకువచ్చి పెండ్లి చేయాలని పట్టుపట్టాడు.

మయోస

మయోస అనే రూ.2. ధరగల పాకెట్లోని పరిమళద్రవ్యాన్ని గ్లాసునీటిలో కలిపితే తయారయే రూ.30. విలువచేసే అత్యుత్తమ షాంపూను మీరే స్వయంగా చేసుకోవచ్చు. దీనితో సుఖంగా అనేకసార్లు తలంటుకోవచ్చునాబట్టి కుంకుడుకాయలకన్నా చాలా చౌక. అన్నిషాపులలో దొరుకును. మీషాపువారికిది చూపి కొంతమేకు వారు సప్లయి చేయగలరు. పట్టగావారిపంపిణీదార్లు, డీలర్లుకావాలి. శ్రీంబి ఎక్ష్ట్రాక్టుకు వ్రాయండి. దేశసేవ, హైదరాబాదు, 500890.

డా. కె.యల్. నారాయణ

వైద్యాచార్య

చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స.

పోస్టుద్వారా చికిత్స కలదు.

లక్ష్మి కుమారి క్లినిక్,

మెయిన్ రోడ్, తెనాలి.

పెండ్లి ముందు, తర్వాత!

వ్యక్తిగత గుప్తరోగములకు, శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును

భారత ప్రఖ్యాత సెక్స స్పెషలిస్టు

Dr. RAI (GOVT. REGD)

ఉ॥ 8-00 TO 1-00 వరకు సా॥ 4-00 TO 9-30 వరకు

* ఆదివారం సెలవు లేదు

రాయ్ మెడికల్ హాల్

ESTD (1950)

మనోహర్ టాకీస్ వద్ద
సెయింట్ మేరీస్ రోడ్
సికింద్రాబాద్-3
PHONE: 76795

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్లమచ్చలకు చికిత్స

తెల్లమచ్చలు నయంకాని జబ్బు కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత మెంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.

SRI AYURVEDIC PHARMACY (Regd.)
P.O. KATRI SARAI (GAYA)

కాని ఆయన ఆవేశంలో ఒక విషయాన్ని విస్మరించాడు

నేను ఒక పురుగు నయినప్పటికీ సావిత్రికి ఆ పురుగే కావాలి!

సావిత్రి ఏడిచింది, గోలపెట్టింది, ఘర్షించింది... కాని ఆయన చలించలేదు. "నువ్వు చస్తే నీ శవానికే పెళ్ళి చేస్తాను" అన్నాడు.

నేనేం చేయగలను? అశక్తుణ్ని. అక్కడికీ అయినవాళ్ళు కల్పించుకుని నీకింత మూర్ఖత్వం తగదని చెప్పి చూచారు.

కాని "సావిత్రి నా కూతురనే ఈ నాటి వరకు అనుకుంటున్నాను" అన్నాడుట.

చివరికి ఎమ్మెస్సీ పాసయిన అబ్బాయితో సావిత్రికి పెళ్ళి నిశ్చయమయింది.

పెళ్ళి రెండు రోజులుందనగా మా చెల్లాయి వసంత ఇక చూస్తూ ఊరుకోలేకపోయింది. సావిత్రి నేను ఒకచోట కలుసుకునేట్టు చేసి మా ఇద్దరినీ రెండో కంటికి తెలియకుండా పారిపొమ్మని సలహా ఇచ్చింది. "ఇవాళ ఆవేశంలో మిమ్మల్ని తిట్టుకున్నప్పటికీ, ఏ నాటి కయి నా వాళ్ళు పశ్చాత్తాపపడక మానరు. కన్న కడుపా మరోకటా — పైగా అయినవాళ్ళం!" అంది.

సరే ఆ మర్నాటి రాత్రికి మా ప్రయాణం సిద్ధంచేసింది.

సామాను సూట్‌కేసులో పెట్టుకుని, చేతికందినంత డబ్బు తీసుకుని రాత్రి పన్నెండింటికి వీధి తలుపు తీశాను.

"సిమ్మకర్ర చేతపట్టుకుని నిలబడి ఉన్నారు నాన్నగారు! నీరయిపోయాను.

"ఇలా బతకనీయవా నాయనా? సావిత్రిని నీకిస్తానని వాడొస్తే నేను కాదనే వాడినా? వాడు కావాలని చేసేదానికి బాధ్యత వాడా? అవమానపడవలసిన వాడిని నేనా? క్షణికమయిన నీ ఆనందంకోసం నీ తండ్రిని వాడిముందు తల వంచుకునేట్టు చేయదలుచుకున్నావా?... సరే, నీ సుఖానికి నేను అడ్డు రాలేను. నన్ను చంపి అడుగు బయటపెట్టు" అంటూ తల వంచారు.

అంత గంభీరమయిన మనిషి నోటివెంట అటువంటి మాటలు విని రాయిలా నిలబడి పోయాను. ఆయన గొంతుకలోని వణుకును గమనించి చలించిపోయాను.

ఆయన పరువు ప్రతిష్టలు కావాలి. నాకు సావిత్రి కావాలి.

నేను మూర్ఖంగా వెళ్లినప్పటికీ ఆయన ముక్కు మూసుకుని ప్రాణం వదలగల సమర్థుడు. ఆడదానికోసం — స్వార్థంకోసం — తండ్రిని పొట్టన పెట్టుకున్నాడన్న అపప్రథ నాకు రాక మానదు. నా జీవితం నాశనమయి పోవటమే నాకిష్టం.

గిరుక్కున వెనక్కుతిరిగి ఇంట్లోకి వెళ్ళి పోయాను!

కాని ఆ రాత్రే ఇంకో గంట పోయాక ఈ పాడు ప్రపంచానికి దూరంగా వెళ్ళిపోయేందుకు బయల్దేరాను ఒంటరిగా. అన్నాళ్లపాటు ఎటు తిరిగానో, ఏం చేశానో నాకే తెలియదు.

సావిత్రి ఏమయిపోయిందో అంతకన్నా తెలియదు.

తరువాత మిలటరీలో చేరిపోయాను. మమ్మల్ని కాశ్మీరుకు పంపించారు.

నా అడ్రసుమట్టుకు తెలియనివ్వకుండా ఇంటికి అప్పుడప్పుడు ఉత్తరాలు రాసేవాడిని.

మూడేండ్లు యాంత్రిక జీవితం గడిపిన నాకు హఠాత్తుగా ఇంటిమీద గాలితిరిగి సెలవు పెట్టి బయల్దేరాను.

మనం పెద్దవాళ్లమయామని అనుకున్నా మనం పెద్దవాళ్ళదృష్టిలో ఇంకా 'పసివెధవలు' గానే ఉండిపోతాం.

తీరు ఉప్పుతో స్వాగతం పలికింది అమ్మ. వళ్లంతా కళ్ళు చేసుకుని నా ఒంటిని తడుము తుంటే కండ్లలో నీళ్ళు తిరిగాయి.

భోజనం చేస్తున్నాను. వచ్చినప్పటి నుంచీ ఒక విషయం అడుగుదామనుకున్నాను. గాని అది ఎలా అడగాలో తెలియక అడగటం జరగలేదు. చివరికి అమ్మే అంది—

"సావిత్రి ఇప్పుడు ఇక్కడే ఉంది తెలుసా" అని. నాలో నాకు తెలియకుండానే ఉక్రోషం కలిగి "మూడవ పురుడా" అనడిగాను హేళనగా.

సావిత్రి పెళ్ళయి మూడేళ్ళు దాటలా మరి!

"అతను పోయాడుగా" అంది అమ్మ. చేతిలో ముద్ద జారి విస్తట్లోపడిపోయింది.

"ఇప్పుడే? పెళ్లయిన తరువాత మూడు నెలలు కాపరం చేసింది. అంతలోకే కారుకిందపడి చచ్చిపోయాడా అబ్బాయి. మూడేళ్ళమట్టీ ఇక్కడే వుంది... అయినా ఇప్పుడు మునుపటి సావిత్రి కాదులే!"

కంచంలో చేయి కడిగి లేచి పోయిన నన్ను చూసి తెల్లబోయి ఉంటుంది అమ్మ.

మనస్సు బావుండక బజారువెంట బయలు దేరాను. పరిచయస్తుల చిరునవ్వులతో,సన్నిహితుల పలకరింపులతో సాగిపోతున్న నేను అప్రయత్నంగా ఆగిపోయాను.

శిథిల గృహాన్ని— దాని గత వైభవం చూసి ఉన్నవారు— గుర్తు పట్టడం కష్టమే కాని అసంభవం మట్టుకు కాదు. చెట్టు మోడువారినా దాని వసంతం జ్ఞప్తికి రాకపోదు.

మంచున్నది సావిత్రి!

పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ సావిత్రి దగ్గరకు వెళ్ళాను. నన్ను చూసి తెల్లగా పాలి పోయింది సావిత్రి.

"సావిత్రీ" అన్నాను ఆవేశంతో.

"ష్. ఇప్పుడు కాదు. సాయంత్రం మామిడి తోటలోకి రా" అంటు ఇంట్లోకి వెళ్ళిపోయింది.

సావిత్రిని చూడగానే గతం నా కళ్లముందు కదిలింది. రాగంలో అపశ్రుతిలా సావిత్రి ప్రస్తుత రూపం స్ఫురణకొచ్చి నామనస్సు కలుక్కుమంది.

ఆ చలాకీతనం, సంతోషం ఏమయి పోయాయి? సావిత్రిని ఇలా చూడలేను. ఆమె జీవితంలోకి వసంతం తేవాలి ఆమెను మళ్ళీ మామూలు మనిషిని చేయటం నా కర్తవ్యం. దానికి ఒకే ఒక మార్గం!

"నేనేదో క్షణికోద్రేకానికి లోనై నిన్ను అడుగుతున్నాననుకోకు సావిత్రీ— బాగా ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చాను. ఆనాడు నిన్ను,

ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్

ధర రు. 30/– మాత్రమే

21 జువెల్స్ ఆటోమాటిక్ వాచ్ చెయిన్ సిస్టమ్‌తోనూ, 7 సం.ల గ్యారంటీతోనూ రు. 30/– లకే లభించును.

పోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలు రు. 9–95 లు అదనం.

DEEPAK TRADING Co., (A-4)
P. O. LALBIGHA, (NAWADAH).

డా॥ వి. వి. కె. రావ్, B.A.

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్కలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి

ఫోన్ : 3700 & 4010.

7 8 6

అల్లా పలు రోగాల్ని, వాటికి నివారణలను కూడ సృష్టించాడు (పి. ఎస్.)

ఉబ్బసము, ఇస్నోఫీలియా, రొమ్ము పడిశం (ఎన్ని రోజులనుంచి వున్నను), మూర్ఛ–ఫిట్సు, మొలలు, సెక్సు బలహీనతలు మొ.వానికి అద్భుతమైన గ్యారంటీ చికిత్స. నిస్సత్తువను మొదటి మోతాదు మందు సేవించినంతనేతొలగించును. సంప్రదించండి:

అస్తమా క్యూర్ సెంటర్,

వార్డు నెం. 23 ఎదుట, మున్సిపల్ ఆఫీసు, షాలిబండ రోడ్, సయ్యద్ ఆలి చబుత్ర, హైదరాబాద్ - 500 265. (ఆర్.టి.సి. బస్సు రూటు నెం. 85)

సంప్రదించు వేళలు :

ఉ. 6–00 నుంచి మ. 12–00 గం.
సా. 4–00 నుంచి రా. 9–00 గం.

K & S

భవదీయుడు-బంతిపూలు

నన్నూ విడదీశారు. ఈనాడు ఏ శక్తి మనల్ని వేరు చేయలేదు'' అన్నాను సావిత్రితో ఆమర్నాడు. ముఖాన్ని చేతులతో కప్పుకుని నిశ్శబ్దంగా ఏడ్చింది! ఆశ్చర్యపోయాను.

''ఏమిటి సావిత్రీ– తప్పుందా నేనన్న మాటల్లో ?

''నేను నీకు తగను బావా! నన్ను మర్చిపో– నీ నిష్కల్మష హృదయాన్ని నన్ను గురించి కలుషితం చేసుకోకు'' అంది ఏడుస్తూ.

"అవేం మాటలు సావిత్రీ, నేను నీ కోసం త్యాగం చేస్తున్నానని– దానికి నువ్వు తగవనేటువంటి పిచ్చి ఊహలు మనస్సులోకి రానీయకు. సూటిగా చెప్పాలంటే– నువ్వింకోలా అనుకోకపోతే– దేవుడు ఈ రకంగానైనా నిన్ను నాదాన్ని చేసుకొనే అవకాశం నాకిచ్చినందుకు పొంగిపోతున్నాను.

ఈ సంఘంతో నాకు నిమిత్తం లేదు. నాక్కావలసింది సావిత్రి– ఆ అమ్మాయికి ఇష్టం లేకపోయినా బలవంతానయినా రాక్షస వివాహం చేసుకుంటాను. అసలే మిలిటరీవాడిని తెలుసా!'' అన్నాను.

ఏడుపులోగూడా నవ్వేసింది. నీళ్ళ వెనక కళ్ళు తళుక్కుమన్నాయి.

''నన్ను మర్చిపోలేవా ?'' అంది.

"ఊహూ ! రేపు రాత్రి తొమ్మిదికి మన ప్రయాణం. నేరుగా కాశ్మీర్ తీసుకుపోతాను, కాశ్మీర్ సుందరి వవుదువుగాని.''

ఏదో నిర్ణయానికి వచ్చిన దానిలా నవ్వేసి ''రేపేనా ప్రయాణం'' అని వెళ్ళిపోయింది.

తేలికపడ్డ హృదయంతో ఇంటికి వచ్చేశాను. మనస్సులో అంతులేని ఆనందం– ప్రపంచం అంతా నవ్వుల వెన్నెల్లో మునిగినట్టుంది నా కంటికి.

నిశ్చింతగా పడుకున్నాను. గడపబోయే జీవితం, మారిపోయిన చిన్ననాటి సావిత్రిని మత్తుగా ఆలోచించుకుంటూ కన్నుమూశాను. లేచేసరికి మా అమ్మ కళ్ళు ఒత్తుకుంటూంది.

''ఎందుకు ? '' అన్నాను.

''చూశావురా, సావిత్రి ఎంతపని చేసిందో'' అంది. నాకు నవ్వొచ్చింది. 'చెయ్యబోతోంది' అనాలి అనుకుని ''ఏం చేసింది? '' అన్నాను.

''మాతిలోపడి బలవంతంగా ప్రాణం తీసుకుంది !''

నిలువునా నామీద పిడుగుపడి నన్ను చీల్చుకుంటూ పోయింది. చెవుల్లో సముద్ర ఘోష. భూమి కదిలిపోయింది.

''అసలు తెల్లవారుజామున చూసుకుంటే కనబడలేదుట. వారా వీరా అని వెతుకుతే మాతిలో తేలుతోంది. పైగా పట్టుచీర, కణుం రవిక కట్టుకుని ముఖం నిండా పసుపురాసుకుని, పెద్ద బొట్టుతో– పెద్ద ముత్తయిదులా ఉంది... సవ్యాసికి నిండా ఇరవయన్నా లేవు దాని బతుకిలా తెల్లవారి పోయింది. '' ఏడుపు మొదలెట్టింది.

నేనేం చేశాను ? సావిత్రిని ఉద్ధరిద్దామనుకుని ఆమె మరణానికి కారకుడినయాను.

అసలు సావిత్రి అంత అఘాయిత్యం ఎందుకు చేసింది? పెళ్ళంటే ఇష్టం లేకనా ! ఆలోచించుకుంటూ వీధిన పడ్డాను – ఆఖరి దర్శనం చేసుకుందామని.

కాని అది దక్కలేదు.

ఎలా తెలిసిందో పోలీసులకు ఈ విషయం తెలిసి 'హత్యా, ఆత్మహత్యా' తేల్చేందుకని శవ పరీక్షకు పంపారు.

నా సావిత్రిని కత్తితో కోసేందుకు వీళ్ళకు అధికారం ఎవరిచ్చారు ? అని బాధపడ్డాను.

సాయంత్రానికి ఊరంతా ఒకటేమాట – సావిత్రి వట్టిమనిషికాదు కడుపుతో ఉందని. మూడవనెలట !

''నేను నీకు తగను బావా! నన్ను మర్చిపో'' అన్న మాటల అర్థం ఇప్పుడు తెలిసింది. ఏడుపుకు కారణం బోధపడింది. ''రేపే నా ప్రయాణం'' అన్నమాట వెనక ఎటువంటి నిర్ణయముందో అప్పట్లో తెలుసుకోలేకపోయాను.

అసలు సావిత్రి ఎందుకింత దిగజారిపోయింది ? దానికి కారకు లెవరు ? అన్నప్రశ్నలే నాలో కలుగలేదు.

కాని ''సావిత్రి నన్నెందుకింత అపార్థం చేసుకుంది ? నాకీమాత్రం విశాల హృదయం లేదనుకుంది ఎందువలన ? విధవగా స్వీకరించటానికి సిద్ధపడిన నేను ఈ స్థితిలో మట్టుకు నిరాకరిస్తానని ఎందుకు అపోహ పడింది?'' అని బాధపడ్డాను.

ఆనాటి నుంచీ బంతిపూలమాట ఎత్తితే బావగారూ – ఆనాటి సావిత్రి జ్ఞప్తికివస్తుంది.''

శూన్యంలోకి చూస్తూ ముగించాడు చలపతి.

ఇద్దరం మౌనంగా ఇంటికి నడక సాగించాం.

సావిత్రి చేసినపని మంచిదా కాదా అన్న ధర్మ సందేహం కలిగింది నాకు.

చనిపోయిన గేదెకు పాడి బోలెడుట?

చనిపోయింది కాబట్టి చలపతి ఇలా అంటున్నాడు కాని నిజంగా చెప్పిఉంటే ఆమెను స్వీకరించేవాడా అంటే – ఏమో, ఏమీ చెప్పలేం– అతను మిలిటరీవాడు !